www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 30 మార్చి 2023
5
వైఎస్ఆర్



ఫొటో గ్రఫీలో ఎఎఫ్‌యూ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కడప అర్బన్
ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకడమి నిర్వహించిన క్యాలర్డ్ ఫొటోగ్రఫీ కాంపిటీషన్‌లో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బిఎఫ్ఎ ఫొటోగ్రఫీ రెండవ సంవత్సరం చదువుతున్న ఉమ మహేశ్వరరావు మూడవ బహుమతి, చంద్రకాంత్ కే కలర్ సెక్షన్ మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ బానోత్ అంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఇసి సురేంద్రనాథ్‌రెడ్డి అభినందించారు. వైస్ ఛాన్సలర్ బానోత్ అంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ యూనివర్శిటీకి ఇంకా ఎన్నో అవార్డులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫొటోగ్రఫీ డిపార్ట్మెంట్ కో-ఆర్డినేటర్ ఎంఆర్‌సి సతీష్ పాల్గొన్నారు.

ఒంటిమిట్టకు

బ్రహ్మోత్సవ శోభ

♦ నేడు అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభం ♦ రేపు ధ్వజారోహణం ♦ ఏప్రిల్ 5న సీతారాముల కల్యాణం



విద్యుత్‌కాంతుల వెలుగులో ప్రకాశిస్తున్న ఒంటిమిట్ట శ్రీకోదండ రామాలయం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట
కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా అంకురార్పణ నిర్వహిస్తారు. శుక్రవారం నుంచి తొమ్మిది రోజులపాటు బ్రహ్మోత్సవాల నిర్వహణకు టిటిడి యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే. ఉదయం 4 నుంచి 6 గంటల వరకు వ్యాసాభిషేకం (మూలవర్లకు అభిషేకం), 7.30 నుంచి 11 గంటల వరకు సర్వదర్శనం, 10 గంటలకు శ్రీరామనవమి ఆస్థానం, స్నపన తిరుమంజనం ఉంటుంది. రాత్రి 8 నుంచి 10 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి.

రేపు ధ్వజారోహణం

ఈ నెల 31న ఉదయం 9 గంటలకు వృషభలగ్నంలో ధ్వజారోహణం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు పోతన జయంతి, కవి సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శేష వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనమిస్తారు.

5న శ్రీ సీతారాముల కల్యాణం

ఏప్రిల్ 5వ తేదీన రాత్రి 8 నుంచి 10 గంటల వరకు సీతారాముల కల్యాణం వేడుకగా నిర్వహిస్తారు. ప్రజలు రూ.750 చెల్లించి కల్యాణంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, రవికె, లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఆ తరువాత తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.

నేడు, రేపు కవి సమ్మేళనం

శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం, శ్రీ పోతన జయంతిని పురస్కరించుకుని టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో మార్చి 30వ తేదీ పోతన భాగవతం అంశంపై కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. 31వ తేదీ శ్రీరామ పాదుక పట్టాభిషేకం అంశంపై కవి సమ్మేళనం జరుగుతుంది. ఆలయ ప్రాంగణంలో 30వ తేదీ మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జియస్ఆర్ కృష్ణమూర్తి అధ్యక్షతన 'పోతన భాగవతం'పై ప్రముఖ పండితులు ఎం.నారాయణరెడ్డి, రుక్మిణి సందేశం డాక్టర్ బి.గోపాలకృష్ణ శాస్త్రి, శ్రీరామ జననం, డాక్టర్ కె.సుమన, సీతారామ కల్యాణం పి.శంకర్, భక్తి రసం వి.చిన్నయ్య, కుచేలోపాఖ్యానం ఎం.లోకనాథం, శరణాగతి తత్వం అంశాలపై కవి సమ్మేళనం ఉంటుంది. 31వ తేదీ టిటిడి ఆర్షధ శిక్షణ కో-ఆర్డినేటర్ డాక్టర్ హేమంత్ కుమార్ అధ్యక్షతన 'శ్రీరామ పాదుక పట్టాభిషేకం'పై ఎల్.జగన్నాథ శాస్త్రి, గడియారం వెంకట శేషశాస్త్రి రామాయణం, ఎం.మల్లికార్జునరెడ్డి శ్రీ రామాయణ కల్పవృక్షం, వై.మధుసూదన్, శ్రీ రంగనాథ రామాయణం, డాక్టర్ సి.శివా రెడ్డి, శ్రీమద్ వాల్మీకి రామాయణం, యు.భరత్ శర్మ చంపూ రామాయణం, డాక్టర్ పి.నీలవేణి మొల్ల రామాయణం అంశాలపై కవి సమ్మేళనం నిర్వహిస్తారు. శ్రీ కోదండ రామస్వామివారి ఆలయ ప్రాంగణంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా మార్చి 31 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఒంటిమిట్టకు బ్రహ్మోత్సవ శోభ వచ్చింది. నేటి నుంచి మొదలయ్యే కోదండ రామాలయం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు, పనులు పూర్తయ్యాయి. ఆలయప్రాంగణం, ఆలయాన్ని దీపాలతో అలంకరించారు. శ్రీరామనవమిపై ప్రచారం కల్పించేందుకు భారీ ఫ్లెక్సీలు, గోడపత్రాలు అంటించారు. హరిత శోభకోసం ప్రత్యేకంగా మొక్కలను తెప్పించారు. కోదండ రామాలయం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 5న తేదీన జరుగనున్న సీతారాముల కల్యాణ ఘట్టానికి యుద్ధప్రాతిపదికన కల్యాణ వేదికను ముస్తాబు చేస్తున్నారు.

మహిళా సాధికారతకు అహర్నిశలు కృషి

- ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

ప్రజాశక్తి-కడప అర్బన్
ప్రభుత్వం మహిళా పక్షపాతిగా అన్ని సంక్షేమ పథకాలను మహిళలకు అందించడం జరుగుతోందని, తద్వారా రాష్ట్రంలో మహిళాభివృద్ధి ఈ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. బుధవారం నగరపాలక సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో 3వ విడత వైయస్ఆర్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల ఖాతాలలో 9,290 మంది లబ్ధిదారులకు రూ.7.71 కోట్లు జమ చేస్తున్నారని పేర్కొన్నారు. నగరానికి సంబంధించి సంవత్సరానికి రూ.33 కోట్లు అందించామన్నారు. అనంతరం కార్పొరేటర్లు అక్బర్ అలీ, షేక్ మహమ్మద్ షఫీ, అజమతుల్లా ఖాన్, జనప రాజు, చెన్నయ్య, జహీర్, కమల్ బాషా, అరీఫుల్లా, నాయకులు నరప్పరెడ్డి సుబ్బారెడ్డి, నాయకురాళ్లు టి.వి.సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి ప్రసంగించారు. మెగా చెక్కును మహిళా బృందాలకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, వైసిపి నాయకులు ఎన్ఆర్ఐ తోట కృష్ణ, సుబాన్‌బాషా, ఇతర కార్పొరేటర్లు, సిఎంఎం హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

వల్లూరు: మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జునరెడ్డి అన్నారు. గంగాయపల్లి ఆదర్శ పాఠశాలలో మూడవ విడత ఆసరా పథకం కింద మండల పరిధిలో 560 సంఘాలకు సంబంధించి 2,343 మంది మహిళలకు రూ.5 కోట్లు మంజూరైన చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకటసుబ్బయ్య, మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, వల్లూరు సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులురెడ్డి, స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివకుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గంగయ్య, తహశీల్దార్ అమరేశ్వరి, ఇఒపిఆర్‌డి ప్రసాద్, ఎపిఎం శైలజా దేవి, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పరీక్షల ఫోబియాను విడనాడండి

ప్రజాశక్తి - కడప
విద్యార్థులు పరీక్షల ఫోబియాను విడనాడాలని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి సూచించారు. బుధవారం కడప నగరంలోని సిపి బ్రౌన్ సభాభవన్‌లో బాల వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రేరనాత్మకమైన క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల ఫోబియా ఉండరాదని ప్రశాంతమైన వాతావరణంలో పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. నిజజీవితంలో రాణించడానికి గొప్ప స్థానం చేరుకోవడానికి విద్యార్థులకు మార్కులు గ్రేడ్లు ప్రామాణికం కాదని ఒక నిర్దేశిత లక్ష్యం తోటి నిరంతర సాధన తోటి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ సంస్కారవంతంగా ప్రవర్తించాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యం నెరవేర్చుకుని మీరు చదివిన పాఠశాలకు, కళాశాలకు ముఖ్య అతిథులుగా మీరే హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు కుంగిపోకుండా డీమోటివేట్ కాకుండా ప్రతి విషయాన్ని పాజిటివ్ దృక్పథంతో సాధించగలరని నమ్మకంతో ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గంగయ్య, కరస్పాండెంట్ సుబ్బరాయుడు తెలుగు రచయిత చింతకుంట శివారెడ్డి, ఎస్‌కెయు పి.సుదర్శన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు రద్దు చేయాలి

- సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్



మాట్లాడుతున్న రామమోహన్

కడప అర్బన్ : కేంద్ర ప్రభుత్వం నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు డిజిటల్ చెల్లింపుల మీద ఏప్రిల్ 1 నుంచి ఛార్జీల భారం మోపేందుకు నిర్ణయించడం సమంజసం కాదని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, కార్యదర్శివర్గ సభ్యులు చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు ఓబులేసు, ఫారుక్ హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరోనా సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని ప్రచారం చేసిందన్నారు. యూపిఐ యాప్స్ ద్వారా ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రూమెంట్ చేసే ట్రాన్సాక్షన్లు రూ.2 వేలు మించినట్లయితే 1.1 శాతం మేర ఇంటర్‌ఛేంజ్ ఛార్జీలు వసూలు చేయనున్నరన్నారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలన్నారు.

భజన పుల్లయ్యకు ఘన సన్మానం

కలసపాడు: మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో హృదయపేట గ్రామానికి చెందిన ఎస్.భజన పుల్లయ్య, ఆయన శిష్యుడు ఎం.ప్రసాదరావును నల్లగుండుపల్లె గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ పెద్దలు, శ్రీ కోదండరామ కోలాట మహిళ బృందమంతా కలిసి శాలువా, వెండి కంకణాలతో ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన్నపరెడ్డి, కిష్టయ్య, చిన్నపరెడ్డి, వెంకట్‌రెడ్డి, చిన్నపరెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నపరెడ్డి, శీను, బుజ్జి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : జడ్జి

వల్లూరు: విద్యార్థులకు న్యాయ అవగాహన ఎంతైనా అవసరం ఉందని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత పేర్కొన్నారు. బుధవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు చదువుకునే సమయంలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఎఎస్ఐ మోహన్ రావు, బ్లేస్సీ ఆర్గనైజేషన్ చైర్మన్ పుల్లగూర శ్రీనివాసులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోనూ రాణించాలి

కడప అర్బన్: జి-20పై నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బుధవారం నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి సైబర్ హుడ్ మాకు పార్లమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని రాజకీయాల్లో కూడా రాణించాలన్నారు. మైనారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కలిగించారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ మాక్ పార్లమెంట్ ద్వారా యువతీ యువకులు అవసరమైన చట్టాపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్ మణికంఠ, ఎస్‌బిసిసి కో-ఆర్డినేటర్ కెతూరా, నాగార్జున కాలేజీ యాజమాన్యం రామకృష్ణారెడ్డి, శివ విష్ణుమోహన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నీలవేణి, శ్రావణి, సుబ్బా నరసయ్య, అనంత లక్ష్మి పాల్గొన్నారు.

పారిశ్రామికాభివృద్ధితోనే ఆర్థిక ప్రగతి సాధ్యం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప
పారిశ్రామిక రంగ అభివృద్ధి తోనే జిల్లా ఆర్థిక పురోభివృద్ధి సాధ్యం అవుతుందని అందుకోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిఐఇపిసి సభ్యులను కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో డిఐఇపిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలే జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమల శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు దృష్టి సారించాలన్నారు. పరిశ్రమల స్థాపన వల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడంతో పాటు జిల్లా ఆర్థిక ప్రగతి కూడా మెరుగుపడుతుందన్నారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్‌కు వివరించగా ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, డిపిఒ ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణమూర్తి, లీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ జావిద్ భాష, వాణిజ్య పన్నుల శాఖ, ఎపిఎస్ పిడిసిఎల్, లేబర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎఎఫ్‌యూకు 110.36 ఎకరాలు కేటాయింపు

కడప అర్బన్: నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి 110.35 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విశ్వవిద్యాలయ శాశ్వత భవన నిర్మాణాల కోసం పెండ్లిమర్రి మండలం గంగనపల్లె గ్రామపరిధిలోని 17/1, 17/2 సర్వేనెంబర్‌లో 110.36 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కాగా గతంలో కడప నగరపరిధిలోని చలమారెడ్డిపల్లె సమీపంలో విశ్వవిద్యాలయానికి స్థలం కేటాయించగా, దాన్ని వైవీయూ సమీపంలోకి మార్పు చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. కాగా విశ్వవిద్యాలయానికి 110.36 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించడం పట్ల విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే శాశ్వత భవన నిర్మాణాలకు సంబంధించి భూమిపూజ, శంకుస్థాపన త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

30 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వాల్సిందే

కడప అర్బన్ : ఒక జీవితకాలం కుటుంబం కోసం, సంస్థ కోసం, దేశం శ్రమించిన ఉద్యోగులకు రిటైరయ్యాక గౌరవప్రదమైన జీవితమన్నది ఒక హక్కని ఎల్ఐసి పెన్షనర్ల, సిబ్బంది సంఘాల నేతలు సుధీకర్, రఘునాథరెడ్డి, చంద్రపాల్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన పెన్షనర్ల ధర్నా, సంఘీభావ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థలో 23 వేల మంది ఫ్యామిలీ పెన్షనర్లకు వర్తించే 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ ప్రతిపాదనను యాజమాన్యం మూడున్నరేండ్ల కిందటే సిఫారసు చేసినా, కేంద్ర ఆర్థిక శాఖ ఇప్పటికీ తేల్చకపోవడం అభ్యంతరకమని అన్నారు. కార్యక్రమంలో, పెన్షనర్ల, ఉద్యోగ సంఘాల నాయకులు అవధానం శ్రీనివాస్, శంకర్రావు, కస్తూరి, ఈశ్వర్ రెడ్డి, నాయుడు, ఎల్లారెడ్డి, ఆనందరావు, రెడ్డి భాస్కర్, వారిజాతమ్మ, శ్రీకృష్ణ, పర్వీన్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి



విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

పోరుమామిళ్ల: విద్యార్థులకు చదువు అన్నింటికంటే మూలమని ఎంఇఒ రఘురాములు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వెంగమాంబ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పుల్లపునాయుడు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైకాలజిస్ట్ అల్లం శ్రీను, రచయిత బొల్లు రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి తల్లిదండ్రులను గుర్తు చేస్తూ వారి కష్టానికి ఫలితాలను అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహింపబడినప్పుడే పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో అలరింప చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దిలీప్, పాఠశాల పర్యవేక్షణ అధికారి నాగలింగారెడ్డి, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాల వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కాశినాయన: మండల పరిధిలోని వరికుంట్ల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, 7, 8, 9 మిగులు సీట్ల కొరకు ప్రవేశాలకు ఈ నెల 27వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆ పాఠశాల ప్రిన్సిపల్ మెర్సీ రాణి తెలిపారు. పేదలు, అనాథలు, బడి బయట బడుగు బలహీన వర్గాల వారికి సింగిల్ పేరెంట్ గల వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఎక్కడి నుంచిఐనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏ ఫోన్ నెంబర్ అయితే ఇస్తున్నారో ఆ ఫోన్ నెంబర్‌కి సమాచారం వస్తుందన్నారు.

యువతను మోసగిస్తున్న ప్రభుత్వాలు : డివైఎఫ్ఐ

అట్లూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు. బుధవారం స్థానిక మండల నాయకులు భాస్కర్, వెంకటేష్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ పాలనలో నిరుద్యోగం దేశంలో ఎన్నడూ లేని విధంగా పెరిగిపోతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కొత్తగా నెలకొల్పడం ప్రైవేటీకరించిన వాటిని తిరిగి ప్రభుత్వం తీసుకురావడం చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల ఉద్యోగాల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

పోరుమామిళ్ల టౌన్: పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కమ్మవారిపల్లికు చెందిన దాత చెరుకూరి రవికుమార్ సహకారంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి, ట్రైబల్ స్కూల్ పిఇటి అనిల్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే కాకుండా సేవా కార్యక్రమాలలో కూడా ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్, హరి, సురేంద్ర, హెచ్ఎం శివప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీను, పిఇటి గోపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు సుమంత్, శివ, ప్రశాంత్, బబ్లు పాల్గొన్నారు.

మత్స్యకారులకు జీవనోపాధి కల్పన : కలెక్టర్

కడప: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మత్స్య సంపద యోజన పథకాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని జీవనోపాధి పొందాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మత్స్య సంపద యోజన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్య రంగంలో ప్రత్యక్షంగా పరోక్షంగా లాభదాయకమైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా జిల్లాలో 2021-22 సంవత్సరానికి సంబంధించి మినీ ఫిషరీఫ్ రిటైల్ అవుట్లెట్లను ఏర్పాటుకు 32 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. చేపల విక్రయం, రవాణా పంపిణీ, వ్యాపారం కోసం మోపెడ్ విత్ ఐస్ బాక్స్ కలిగిన 15 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. మూడు చక్రాలు, నాలుగు చక్రాల వాహనాల ద్వారా చేపల వ్యాపారం చేసుకునేందుకుగాను ఐదుగురుని, నలుగురు లబ్ధిదారులను గుర్తించామన్నారు. కార్యక్రమంలో మత్యశాఖ డిడి నాగలింగాచార్యులు, జడ్పీ సిఇఒ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ జెడి నాగేశ్వరరావు, ఎల్‌డిఎం దర్గా ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఇ పాల్గొన్నారు.

'పది' పరీక్షల రెమ్యూనరేషన్ పెంచాలి : యుటిఎఫ్

కడప అర్బన్: త్వరలో జరగబోవు 10వ తరగతి పరీక్షల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు కొత్త పిఆర్‌సి ప్రకారం రెమ్యూనరేషన్ పెంచాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. బుధవారం పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బండపల్లి ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాల్గొనే చీఫ్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు రూ.44, ఇన్విజిలేటర్లకు నామమాత్రంగా రూ.22 పారితోషికం ఇస్తున్నారని కోరారు. 10వ తరగతి పేపర్లు మూల్యాంకనం చేసినందుకు ఒక్కొక్క పేపర్‌కు రూ.6.60 మాత్రమే ఇస్తున్నారని, ఈ నాటి ధరల్లో ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని వెంటనే వీటిని సవరించి నూతన పిఆర్‌సి ప్రకారం మెరుగైన పారితోషికం ఇచ్చేలా ప్రభుత్వంతో చర్చించి అమలు పరచాలని కోరారు. పై విషయాలు సావధానంగా విన్న ఆర్‌జెడి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా పరీక్షల విధులు, మూల్యాంకన విధుల్లో ఎటువంటి ఆటంకాలు లేకుండా అధికారులకు సహకరించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు సుజాత రాణి, ట్రెజరర్ దావుద్దీన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ నరసింహారావు, గురుమోహన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీయొద్దు : ఫ్యాప్టో

కడప అర్బన్ : గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పొరపాటు చేసిన ఉపాధ్యాయులను, ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో తహశీల్దార్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని, పరీక్ష ముగిసే వరకు అక్కడే ఉండాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల మాల్ ప్రాక్టీస్‌కు సహకరించినారనే కారణంగా ఉపాధ్యాయులపై గతంలోనే చర్యలు తీసుకున్నారని, ఇప్పుడు మరలా వారిని పరీక్ష ముగిసే వరకు తహశీల్దార్ వద్ద రిపోర్టు చేయాలని ఆదేశించడం ద్వారా ఉపాధ్యాయులను ముద్దాయిలుగా చిత్రీకరించడం సరికాదని పేర్కొన్నారు. సమావేశంలో ఫ్యాప్టో జిల్లా సెక్రెటరీ జనరల్ ఎస్.మహమ్మద్ ఇర్షాద్, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఇలియాస్ భాష, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ పాల్గొన్నారు.


కార్యకర్తకు అంజాద్‌బాషా పరామర్శ

కడప: స్థానిక 36వ డివిజన్ బెల్లంమండి యానది కాలనీలో నివాసం ఉంటున్న అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి కార్యకర్త వల్లెమ్మను బుధవారం ఆమె ఇంటికి వెళ్లి ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలనా ఆకాక్షించారు. సిఎం సహాయ నిధి మంజూరుయ్యేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ఆయనను కోరారు. వల్లెమ్మ ఆరోగ్యంతో కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. తన సొంత డబ్బు రూ.10 వేలు ఆర్థిక సాయమందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్స్ అక్బర్ అలీ, షేక్ మహమ్మద్ షఫీ, అరీఫుల్లా, పవర్ అల్తాఫ్, రాంమోహన్‌రెడ్డి, నరపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోటకృష్ణ, మాజీ కౌన్సిలర్, కో-ఆప్షన్ సభ్యులు ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి

కడప: దేశవ్యాప్తంగా మూడు నుంచి పదవ తరగతి విద్యార్థులకు జరిగిన ఐఎన్‌టిఎస్ఒ పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ తిరుగులేని ఆదిపత్యాన్ని సాధించినట్లు డైరెక్టర్ సీమ తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో ఇంట్సో 150 లాప్టాప్‌లను ప్రకటించగా అత్యధికంగా 96 మంది విద్యార్థులు ల్యాప్టాప్‌లను గ్రాండ్ బహుమతులుగా సాధించారని తెలిపారు. 750 ట్యాబ్‌లను ప్రకటించగా అందులో 472 మంది శ్రీ చైతన్య విద్యార్థులు ట్యాబ్‌లను సాధించారని తెలిపారు. కడప జోన్ నుంచి అత్యధికంగా ముగ్గురు విద్యార్థులు లాప్టాప్స్‌ను గొప్ప బహుమతులుగా సాధించడంతోపాటు 14 మంది విద్యార్థులు ట్యాబ్ లను సాధించారని తెలిపారు. 107 మంది విద్యార్థులు టాప్ 5 ర్యాంకులను, 2144 మంది విద్యార్థులు మెడల్స్‌ను సాధించినట్లు ఎజిఎం డి.రమణయ్య తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి : డిసిసి



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కడప: ఇందిరమ్మని మించిన మెజారిటీతో రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని బిజెపి ప్రభుత్వం ఖూనీ చేస్తుందని అన్నారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ పై అనర్హత వేటును వ్యతిరేకిస్తూ డిసిసి ఆధ్వర్యంలో బుధవారం పార్టీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల నేతలతో బుధవారం నగరంలోని అంబేద్కర్ సర్కిల్లో నిరసన ప్రదర్శన చేశారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీపై అనర్హత వేటు, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలు నజీర్ అహ్మద్, సత్తార్, వెంకటరమణారెడ్డి, జోడు నాగరాజు, విజయభాస్కర్, షేక్ ఆరిఫుల్ల, అలీ ఖాన్, కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోర్ల శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, నగర అధ్యక్షురాలు లావణ్య, ఆనంద్,అయ్యవారయ్య, లోకేశ్వరి, కణతల ప్రసాద్, శ్రీరాములు, యేసయ్య, నవీన్ పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలి

కడప: జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయాలు, అక్రమ రవాణాను సమూలంగా నిషేధించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లాలో మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై జాయింట్ యాక్షన్ కమిటీ సమీక్షా సమావేశం ఎస్‌పి అన్బురాజన్, నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్, సెంట్రల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ మాధురిలతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి స్కూల్స్, కాలేజ్‌లలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతి మెడికల్ షాప్‌లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి నిషేధిత మందుల అమ్మకాలను అరికట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు ధర్మ చంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, సాంఘిక సంక్షేమ శాఖ జెడి జయ ప్రకాష్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని పంచాయతీ కేంద్రమైన బి.కొత్తపల్లె-శ్రీనివాస పురం గ్రామాల మధ్య తారు రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి భూమిపూజ చేశారు. ఈ రోడ్డును దాదాపు రూ.62 లక్షల వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. బి.కొత్తపల్లె సర్పంచు జి.సుబ్బమ్మ అధ్యక్షతన జరిగిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఏ ప్రభుత్వంలో కూడా జరగనంత అభివృద్ధి తమ వైసిపి ప్రభుత్వంలో జరుగుతోందన్నారు. ఈ ప్రభుత్వంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదని ప్రతిపక్షాలు మాట్లాడడం సిగ్గు చేన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి జి.నాగిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యు రాలు ముమ్మడి స్వప్న, శ్రీనివాసపురం బూత్ కమిటీ కన్వీనర్ వెంకట రమణా రెడ్డి, వార్డు సభ్యులు నారాయణరెడ్డి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


భూమిపూజలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి

బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అడ్వకేట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం స్థానిక కోర్టులో ఎన్నుకున్నారు. న్యాయవాదుల ఎలక్షన్ సందర్భంగా ముందుగా సమావేశం ఏర్పాటు చేశారు. బార్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు. జమ్మలమడుగు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా దేవగుడి నారాయణరెడ్డి, సెక్రటరీగా కె.వి.మురళీధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా ముని సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీగా రామ్మోహన్, ట్రెజరర్‌గా జాంబపురం లక్ష్మీమహేశ్వరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థకు జిల్లా ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కడప నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణకు జిల్లా ఉత్తమ యువజన సంఘం అవార్డు ప్రదానం చేశారు. అవార్డు ప్రముఖులైన సర్వశిక్ష అభియాన్ పీడీ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఎ.నాగేశ్వరరావు, కడప స్టెప్ ఆఫీస్ మేనేజర్ వి.వి. సుబ్బరాయుడు, సోషల్ కమ్యూనికేషన్ డిస్టిక్ కో-ఆర్డినేటర్ కుమారి కెతుర, నెహ్రూ కేంద్రం డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్ మణికంఠ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ ఆదరణ సంస్థ ప్రార్థించే పెదవుల కన్నా చేయూతనిచ్చే చేతులే మిన్న అనే నినాదంతో పనిచేస్తోందన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలకు మంచి ఫలితం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు తమ సంస్థకు సహకరించిన దాతలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఉన్నతాధికారులకు, ముఖ్యంగా సంస్థలోని ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు మాధవ, శంకరాచారి, కోటా నరసింహారెడ్డి, శివకృష్ణ అచారి, సాయి, రవి, ఆల్‌ఫ్రడ్ పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న బైసాని సత్యనారాయణ

తరచూ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - చాపాడు

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి సూచించారు. మండలంలోని తప్పేట ఓబాయపల్లె గ్రామంలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. క్రమం తప్పకుండా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, రోగులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది సేవలపై ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్‌కుమార్, వైద్య సిబ్బంది భాస్కర్, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పురపాలక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

పులివెందుల రూరల్ : పులివెందుల పురపాలక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పుర చైర్మన్ వల్లభ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైయస్ మనోహర్‌రెడ్డి కోరారు. బుధవారం పురపాలక సభ భవనంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కోరిక మేరకు రంగనాయక స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న కూరగాయల మార్కెట్‌కు వైయస్సార్ కూరగాయల మార్కెట్ అని పేరు పెట్టామన్నారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, కొండలరావు, పార్నపల్లి కిషోర్, అరకటవేముల సుజాత, ఖాదర్, సుజాత, కో-ఆప్షన్ చంద్రమౌళి, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

విపత్తు ప్రమాదాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రకృతి వైపరీత్యాలలో వచ్చే విపత్తు ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం కమాండర్ శివకుమార్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో విపత్తులతో సంభవించే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూకంపం, తుఫాను, వరదలు, సునామీ మొదలైన ప్రకృతి వైపరీత్యాలు మానవ నియంత్రణ పరిధికి అవతల ఉన్నాయన్నారు. జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ విపత్తు ప్రమాదాల గురించి ప్రజల అవగాహన తక్కువ స్థాయిలో ఉండటం వల్ల వాని ప్రమేయాన్ని ఒక్కొక్కసారి చాలా కష్టంగా ఉందన్నారు. ప్రమాద అవగాహన స్థితిని, దాని ప్రభావితం చేసే కారణాలను కనుగొనడం అవసరం ఉందన్నారు. ఎంపిపి లక్ష్మీ గాయత్రి మాట్లాడుతూ విద్యాసౌపాయాలు విపత్తులతో జరిగే ప్రమాదాలపై కూడా ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన వారికి ఆసరాగా ఉండేందుకు సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం సేవా గుణాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఇఒ వీరారెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షయ రోగులకు పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు టిబి కేంద్రం వారు క్షయ వ్యాధిగ్రస్తులకు బుధవారం పోషకాహార సరుకులను వైసిపి పట్టణాధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా టిబి ఆరోగ్య పర్యవేక్షకుడు పి. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారంలో గోధుమపిండి, బెల్లం, రాగిపిండి, వేరుశనగలు, ఖర్జూరాలు, ఆయిల్ ప్యాకెట్లు, పెసలు, ఉప్మా రవ్వ వస్తువులను అందజేశామన్నారు. కార్యక్రమంలో టిబి హెల్త్ విజిటర్ టి.సునీల, ల్యాబ్ అసిస్టెంట్ ఎ.రామచంద్ర, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


పోషకాహారాన్ని అందజేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

దిలీప్ మృతదేహాన్ని బంధువులకు అప్పగింత

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందులలో మంగళవారం జరిగిన కాల్పుల సంఘటనలో మృతి చెందిన దిలీప్ మృతదేహానికి పోస్టుమార్టం చేసి, అతని బంధువులకు అప్పగించారు. పులివెందులలో లావాదేవీలకు సంబంధించి మస్తాన్‌వలి భరత్ కుమార్ అనే వ్యక్తి కాల్పులు జరపడంతో ఇద్దరికి గాయాలైన విషయం విదితమే.

నిరుపయోగం.. పాల సేకరణ కేంద్రాలు


నిరుపయోగంగా ఉన్న సిద్ధారెడ్డిపల్లె పాల కేంద్రం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పలు గ్రామాల్లో పాల సేకరణ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. 32ఏళ్ల క్రితం సిద్ధారెడ్డిపల్లె, నాగులపల్లె, విశ్వనాథపురం, ఓబుల్ రెడ్డిపేట, చిన్న గురువలూరు, అనంతపురం, అన్నవరం గ్రామాల్లో సహకార సంఘాలు ఏర్పాటు చేసి దాతల నుండి స్థలాలను సేకరించి పాలసేకరణ కేంద్రాలు నిర్మించారు. గ్రామాల్లో సేకరించిన పాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ప్రొద్దుటూరు, మైదుకూరు పాలశీతలీకరణ కేంద్రాలకు తరలించేవారు. కాలక్రమేణా ప్రొద్దుటూరు, మైదుకూరు పాలశీతలీకరణ కేంద్రాలు మూతపడ్డాయి. ప్రయివేట్ పాల కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వ పాల సేకరణ కేంద్రాలు మరుగున పడ్డాయి. పాల సేకరణకు నిర్మించిన భవనాలు చాలా వరకు దెబ్బతిన్నాయి. సిద్ధారెడ్డిపల్లి గ్రామంలో అయిదేళ్ల క్రితం పాలసేకరణ భవనానికి మరమ్మతులు చేపట్టి, మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. అది రెండు సంవత్సరాలు కొనసాగిన తర్వాత మూతపడింది. ఓబుల్‌రెడ్డిపేటలో భవనం ఇప్పటికీ ప్రయివేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో.. పాల సేకరణ కేంద్రాలు మిగిలిన గ్రామాల్లో మాత్రం చాలా అధ్వానంగా మరుగున పడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాల కోసం వీటికి మరమ్మతులు చేసి వినియోగించుకునే అవకాశం ఉంది. విశ్వనాథపురంలో రోడ్డు విస్తరణలో కొంతభాగం భవనం తొలగించబడింది. పూర్తిగా దెబ్బతిన్న భవనాలను తొలగించి వాటి స్థానంలో ప్రభుత్వ కార్యాలయాలకు ఉప యోగించుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వం అమూల్ పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళల ఆర్థిక పురోగతే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - చాపాడు

మహిళల ఆర్థిక పురోగతి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్ కళ్యాణమండపంలో బుధవారం మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం మెగా చెక్కును ఆయన మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 762 సంఘాలకు సంబంధించి 2,143 మంది మహిళలకు రూ.5.35 కోట్లు మంజూరైందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు ఆసరా పథకాన్ని అమలు చేసిందన్నారు. అనంతరం మహిళలు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముందుగా మహిళలు కోలాట ప్రదర్శన చేస్తూ కార్యక్రమానికి ఊరేగింపుగా వచ్చారు. డిఆర్ డిఎ పీడీ ఆనంద్ నాయక్, ఎంపిపి టి.లక్ష్మమయ్య, జడ్‌పిటిసి జె.రాజీ, ఉప మండల అధ్యక్షులు సుందరమ్మ, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ సుభాని, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి, చాపాడు సర్పంచు మహబూబ్ బీ, వైసిపి నాయకులు రామ్మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, జయరామిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఇందిరా క్రాంతి పథకం ఎపి లావణ్య, ఎపిఎం వెంకట రమణ, మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు శ్యామల పాల్గొన్నారు.

మంచి చేసే నాయకులను విశ్వసించండి : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : మంచి చేసే నాయకులను విశ్వసించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని రుషి అపార్ట్మెంట్ సమీపంలోని నాలుగురోడ్ల కూడలిలో బుధవారం ఒకటి నుంచి నాలుగు వార్డులు, 25 నుంచి 34 వార్డుల వరకు గల డ్వాక్రా మహిళలతో కలిసి ఆసరా సమావేశాన్ని నిర్వహించారు. ఆసరా లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాచమల్లు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం కోసం రూ.వెయ్యి కోట్లు, మంచినీటికి రూ.1.20 కోట్లు, మౌలిక వసతులకు రూ.500 కోట్లు, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, 24 వేల మందికి ఇళ్ల పట్టాలు, ప్రతి మహిళను లక్షాధికారి చేసిన ఘనత సీఎందేనన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను జగన్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. సిఎం జగన్ మహిళా సాధికారత కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బీమునిపల్లె లక్ష్మీపల్లె నాగరాజు, కౌన్సిలర్లు శ్రీను, రాగుల శాంతి, అరుణ, పద్మ, సుజాత, రాజా నరసింహారావు, కామిశెట్టి బాబు, వరికూటి ఓబులరెడ్డి, ద్వార్శల భాస్కర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి, రామాంజనేయులు, వెంకటలక్షుమ్మ పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మహిళలను అన్ని విధాల ఆదుకున్న సిఎం

కొండాపురం : మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం చెక్కులు పంపిణీలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపంలో డ్వాక్రా మహిళల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన నవరత్నాలు 98శాతం అమలు చేసి ప్రజల మన్ననలను పొందారని తెలిపారు. ప్రపంచ దేశాలు గుర్తించేలా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కూడా కార్పొరేట్ విద్యను అందించాలని పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మండలంలో 397 డ్వాక్రా మహిళా సంఘాలకు వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా మొదటి విడత రూ.3,22,44,533, 2విడతగా రూ.3,22,27,086, నేడు 3వ విడతగా రూ.3,22,26,338 ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. అనంతరం మహిళలకు భోజన సదుపాయం ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే వడ్డించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఏరియా కో -ఆర్డినేటర్ ధనుంజయ, శ్రీనిధి మేనేజర్ జితేందర్, ఓబులేసు, ఎంపిపి లక్ష్మీదేవి, ప్రజాప్రతినిధులు, జి.వి.బాస్కరరెడ్డి, కె.వై. చంద్రశేఖర్‌రెడ్డి, చింతా రాజారెడ్డి, పెద్దిరెడ్డి, తిమ్మాపురం శేఖర్, నవజ్యోతిరెడ్డి, ఏటూరు సూర్యనారాయణ రెడ్డి, సర్పంచు సుదర్శన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, జగదీశ్వర రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్న పొట్టిపాడు సర్పంచు భార్యను, అనారోగ్యంగా ఉన్న సర్పంచు తల్లిని ఎమ్మెల్యే పరామర్శించారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం


కడప : జెండాను ఆవిష్కరిస్తున్న సానపురెడ్డి శివ కొండారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగువారి ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని ఆ పార్టీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి అన్నారు. పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం సీనియర్ నాయకులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి ఎస్.గోవర్ధన్‌రెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల శివరాం, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సింగరయ్యను సన్మానించారు. అనంతరం కీర్తిశేషులు సానపురెడ్డి హరి నారాయణ రెడ్డి కాలనీలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కొండాయపల్లె వద్దనున్న రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, గన్నెపాటి మల్లేష్, సిఎస్ నాసర్ అలీ, కొమ్మలపాటి సుబ్బరాయుడు, కొండా సుబ్బయ్య, మేకల వెంకటేష్ యాదవ్, జనార్ధన్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, బుర్రి రెడ్డయ్య యాదవ్, కిరణ్‌కుమార్ యాదవ్, మురికినాటి రామాంజనేయులు, నటరాజ్, నగర తెలుగు మహిళలు మురికి నాటి సునీత, వరదా పార్వతి, పేయ్యల ప్రణవతి పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక నారాపురం వెంకటేశ్వరస్వామి దేవాలయం టెలిఫోన్ ఆఫీస్ దగ్గర పార్టీ జెండాను ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సంజామల మోటు దగ్గర కూడా జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** సినీ, రాజకీయ యుగపురుషుడు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో పూర్వ వైభవాన్ని సంతరించుకోనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విఎస్ ముక్తియర్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని గౌని సర్కిల్‌లో టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల ఇన్‌ఛార్జి బాబుల్‌రెడ్డి, టంగుటూరు విశ్వనాథరెడ్డి, కాకి చంద్ర, తెలుగు యువత నాయకులు యమ్మనూరు ఆంజనేయులు, పల్ల సాయిరాం, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, ఖలీల్, కులాయప్ప, సుబ్బారెడ్డి, నాయబ్ పాల్గొన్నారు. **వేంపల్లె :** టిడిపి విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కలిసి రావాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, ముల్లంగి గోపాల్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, వడ్డేమాన్ కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి జెండాను ఎగురవేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌టి సెల్ అధ్యక్షుడు రవికుమార్, క్లస్టర్ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, గణేష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, మైనార్టీ అధ్యక్షుడు తెలంగాణవలి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, నాయకులు పాల్గొన్నారు. **వల్లూరు :** టిడిపి బలోపేతానికి కృషి చేస్తామని మండల ఆ పార్టీ మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వర్‌రెడ్డి, నాయ కులు, కార్యకర్తలు కషి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వల్లూరు గాంధీ సెంటర్‌లో టిడిపి జెండాను ఆవిష్కరించి, రామారావు చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, బిసి నాయకులు పుల్లగూర శ్రీనివాసులు, వెంకటసుబ్బరాయుడు, పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, సురేష్, రమణారెడ్డి, ఓబులేష్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి, మామిళ్ల చెన్నారెడ్డి పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎర్రగుంట్ల పార్టీ కార్యాలయంలో మండల ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల జయరామిరెడ్డి, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యులు మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, పెద్దశేట్, రమేష్‌రెడ్డి, రమేష్ నాయుడు, మునాఫ్, మల్లేష్, కొండారెడ్డి, లాడ్జి అంకిరెడ్డి, అబ్దుల్ షరీఫ్, ఇమామ్ సాహెబ్, కొండయ్య, మహేష్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు. **కాశినాయనా :** పేదల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నది తెలుగుదేశం పార్టీ ఒకటేనని ఆ పార్టీ కడప పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కర్నాటి శ్వేతారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నరసాపురంలో టిడిపి కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బద్వేల్ టిడిపి నాయకుడు కర్నాటి వెంకటరెడ్డి, నర్సాపురం మాజీ సర్పంచు కెవి సుబ్బారెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ప్రతాప్‌రెడ్డి, నరసాపురం వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలో అన్నీ సమస్యలే

ప్రజాశక్తి - కొండాపురం

గండికోట ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం కేటాయించిన పునరావాస కాలనీలో ఏళ్లు గడుస్తున్నా సమస్యలు తీరడం లేదు. బుధవారం మండలంలోని చౌటిపల్లి పునరావాస కాలనీలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఆయన పర్యటనలో అడుగడుగునా సమస్యలే ఎదురయ్యాయి. కాలనీలో ఎమ్మెల్యేకి సమస్యలు స్వాగతం పలికాయి. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యుత్తు, నీటి సమస్య తీరలేదని ప్రజలు మొరపెట్టుకున్నారు. గండికోట ప్రాజెక్టు వెనుక జలాలు కిలోమీటర్ దూరంలో ఉన్నప్పటికీ కాలనీ ప్రజలకు నీటి సమస్య రోజురోజుకూ పెరుగుతుంది. ఈ కాలనీ ప్రజలకు ఏర్పాటు చేసినా, నీటి ట్యాంకుకు సరిపడినంత నీరు రావడంలేదని, ఆ నీరు రావడానికి 24 గంటల కరెంటు కావాల్సిందని, ఇక్కడ మాత్రం 9 గంటల విద్యుత్ ఉండడం వల్ల, నీటి సమస్య అధికంగా ఉందని సమంత పంచాయతీ అధికారులు తెలిపారు. కావాల్సినంత విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటి కొరత ఏర్పడిందని అధికారులు తెలుపు తున్నారు. కాలనీలో దాదాపు 50 కుటుంబాలకు విద్యుత్ అధికారులు స్తంభాలు, విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయాలని, చాలా దూరం నుంచి విద్యుత్తు వ్యక్తిగతంగా ఖర్చులు పెట్టుకొని లాక్కున్నామని ప్రజలు ఎమ్మెల్యేతో వాపోయారు. ఈ కాలనీలో పూర్తిస్థాయిలో విద్యుత్, నీటి సమస్యలు లేకుండా త్వరగా తీర్చండి అంటూ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే వెంట గ్రామ నాయకులు వెళ్లాలా కృష్ణారెడ్డి, రామలింగేశ్వరరెడ్డి, సతీష్ కుమార్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, గ్రామ వాలంటీర్లు,అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. కొండాపురం సిఐ సుదర్శన ప్రసాద్, ఎస్ఐ సత్యనారాయణ బందోబస్తు ఏర్పాటు చేశారు.


సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న ప్రజలు

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి, ఎంఎల్‌హెచ్‌పి (సిహెచ్‌ఓ)లకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గణాంకాధికారి వి.జార్జి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన వైద్య సిబ్బందికి 'సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్' లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. తహశీల్దార్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యంపై ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఎంపిడిఒ శివరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కిషోర బాల బాలికలను చైతన్యవంతులను చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికహారం పిల్లలు తప్పకుండా తీసుకోవాలన్నారు. అనంతరం జార్జి రికార్డులు, నివేదికలు తనిఖీ చేసి సిబ్బందికి సూచనలిచ్చారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ వెంకటసుబ్బమ్మ, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, నాగభూషణం, పెంచల్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ కృష్ణప్రియ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దార్ రమణారెడ్డి

టిఒ.పల్లెలో అంకాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన

చాపాడు : మండల పరిధిలోని టిఒ పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన పోతురాజు సమేత అంకాలమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవాన్ని బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. గత సోమవారం నుంచి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శాంతి కళ్యాణం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఎంపిపి టి.లక్షుమయ్య పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టి.సుబ్బయ్యశర్మ, ఒ.సీతారామశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైసిపి నాయకులు మోహన్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి - చింతాకొమ్మదిన్నె

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా చిన్నపిల్లలకు, గర్భిణులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ తప్పకుండా పంపిణీ చేయాలని మండల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్పన పేర్కొన్నారు, స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తలతో ఆమె బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ ఎనిమియా నివారణకు గర్భిణులకు సరైన విధానంలో పౌష్టికాహారం పంపిణీ చేయాలన్నారు. ఈ ప్రక్రియలో అలసత్వం వహించే అంగన్వాడీ కార్యకర్తలకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, గ్రామాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు బాల్యవివాహాలు తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళ పోలీస్ ప్రత్యూష పాల్గొన్నారు.

ఉత్తమ రైతుకు సన్మానం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని రాజుపాలెం గ్రామానికి చెందిన లోమడ సదాశివారెడ్డి అనే ఉత్తమ రైతును బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఉగాది పండుగ సందర్భంగా గుంటూరులోని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సదాశివారెడ్డిని ఉత్తమ రైతుగా ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక వైఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతు సదాశివరెడ్డిని సన్మానించారు. డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, ఎంపిపి టి.లక్ష్మయ్య, జడ్‌పిటిసి జె.రాజీ, ఎంపిడిఒ శ్రీధర్‌నాయుడు, తహశీల్దార్ సుభాని, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

5న 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించడానికి ఏప్రిల్ 5న కార్మిక, కర్షక ఢిల్లీ పోరాట ప్రదర్శనలో కార్మికుల పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు ఆశ వర్కర్ జిల్లా కార్యదర్శి రాజమణి, పులివెందుల ఏరియా కార్యదర్శి గఫూర్ కోరారు. ఆ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులను యజమానులకు బానిస చేసేలా కార్మిక చట్టాల్లో మార్పులు చేసి లేబర్ కోడ్‌లను పార్లమెంటులో తన బలంతో పాస్ చేయించాలని చూస్తోందన్నారు. పట్టణంలో ఉన్న పేదలకు కూడా జాతీయ పట్టణ ఉపాధి గ్యారెంటీ చట్టం తీసుకురావాలన్నారు. అధిక ధరలను అరికట్టాలని, ఆహార నిత్యవసరాలపై జిఎస్‌టి ఉపసంహరణ, పెట్రోల్, డీజిల్, వంట గ్యాసులపై ఎక్సైంజ్ పన్ను గణనీయంగా తగ్గించాలని డిమాండ్ చేశారు.

పండుగలను సామరస్యంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పండుగలను హిందు, ముస్లిం సోదరులు సామరస్యంగా జరుపుకోవాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ కోరారు. బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రంజాన్, శ్రీరామనవమి పండుగల్లో ఎలాంటి ఘర్షణలు చేసుకోకుండా హిందు, ముస్లింలు కలిసిమెలిసి జరుపుకోవాలని సూచించారు. నమాజ్ సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. మత సామరస్యానికి విఘాతం లేకుండా పండుగలు జరుపు కోవాలని చెప్పారు. సమావేశంలో ఎఎస్ఐ అన్వర్ బాషా, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు నాగన్న, ఫాస్టర్ రవికుమార్, ఫాతీమా మసీదు ముత్తవలి ఖాజా పలువురు హిందు, ముస్లింలు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంలో ముందుండాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

సాంకేతిక పరిజ్ఞానంలో విద్యార్థులు ముందుండాలని టాన్ ఇండియా అంబాసిడర్ కె.రజత్‌కుమార్, ప్లేస్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ జి.మురళి అన్నారు. స్థానిక జెఎన్‌టియు కళాశాలలో బుధవారం ఇండస్ట్రియల్ ఎక్స్పోజర్ ఆన్ బ్లాక్ చైన్ టెక్నాలజీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని సాధించాలనే దానిపై విద్యార్థులకు సూచనలిచ్చారు. విద్యార్థులను సాంకేతికంగా ముందుంచడం ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యమన్నారు.

'పది'లో మంచి మార్కులు సాధించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పదో వతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి గుర్తింపు తేవాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక అలిరెడ్డిపల్లె రహదారిలో ఉన్న ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో పదో వతరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్, పెన్సిల్, స్కేల్‌ను వేంపల్లె శాఖ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణ చేశారు. ముఖ్యఅతిథులుగా చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులకు వాటిని అందజేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. తల్లిదండ్రులు కలను విద్యార్థులు నిజం చేయాలని చెప్పారు. క్రమ శిక్షణ అనేది ప్రతి విద్యార్థికి అవసరమని తెలిపారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, మానవతా సేవా సంస్థ మండల కన్వీనర్ కావలి కృష్ణతేజా, హాస్టల్ వార్డెన్ సుజాత, మానవతా సభ్యులు రవిశంకర్ గౌడ్, శ్రీకళ, రంగారెడ్డి, రంగయ్య, శ్రావణ్‌కుమార్, నాయబ్ పాల్గొన్నారు.